ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఆహ్వానం

సిద్దిపేటలో దాసాంజనేయ స్వామి దేవాలయ సప్తమ వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, మార్చి 30: పట్టణంలోని పాత గంజి (కూరగాయల మార్కెట్)లోని దాసాంజనేయ స్వామి దేవాలయ సప్తమ వార్షికోత్సవం, శ్రీరామనవమి వేడుకలకు హాజరుకావాలని కోరుతూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆదివారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో హరీశ్ రావును కలిశారు. శ్రీరామ నవమి వేడుకలకు రావాల్సిందిగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వార్షికోత్సవాల కరపత్రం ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవిష్కరించారు.

సన్మానం

సిద్దిపేట బ్రాహ్మణ పరిషత్‌లో ఆదివారం జరిగిన పంచాంగ పఠనం అనంతరం సిద్దిపేట వేంకటేశ్వర ఆలయం ఈవో విశ్వనాథశర్మను సన్మానిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

ప్రధాన అర్చకుడికి ఉగాది పురస్కారం

హైదరాబాద్‌లో ఉగాది పురస్కారాన్ని అందుకుంటున్న మహాదేవుని మల్లికార్జున్

చేర్యాల, మార్చి 30: కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకుడిగా పని చేస్తున్న మహాదేవుని మల్లికార్జున్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారాన్ని అందజేసింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ, దేవాదాయ, ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజరామయ్యర్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ చేతుల మీదుగా మహాదేవుని మల్లికార్జున్ ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఆయన ఈ అవార్డు అందుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

చక్రధారి శర్మకు ఘన సన్మానం



చక్రధారిశర్మను సన్మానిస్తున్న దాచారం గ్రామస్తులు

గజ్వేల్, మార్చి 30: మండల పరిధిలోని రిమ్మనగూడ గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ గౌరిభట్ల చక్రధారిశర్మ సిద్ధాంతిని ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని దాచారంలో గ్రామస్తులు వెంకటేశ్వర దేవాలయం ప్రాంగణంలో ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు



స్వామివారి మూలవిరాట్

వర్గల్, మార్చి 30: ప్రసిద్ధి గాంచిన వర్గల్ మండలం నాచగిరి క్షేత్రంలోని నవాహ్నిక బ్రహ్మోత్సవాలు ఆదివారం శతఘటాభిషేకంతో ముగిశాయి. ఉదయం స్వామివారి మేలుకొల్పుతో వేదబ్రహ్మణోత్తముల చేత 108 కలశములలో సుగంధ ద్రవ్యాలను సిద్ధం చేశారు. స్వామివారికి హవనం, విశ్వక్సేనారాధన, హోమం నిర్వహించారు. అనంతరం ఆగమన శాస్త్రోక్తంగా కలశముల ద్వారా వేదపండితులు దేవతా మూర్తులకు అభిషేకం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు చివరిరోజు కావడంతో మండలం నుంచే కాకుండా జంటనగరాల నుండి పెద్దఎత్తున భక్తులు క్షేత్రానికి తరలివచ్చారు. హరిద్రా నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం శ్రీవిశ్వావసునామ సంవత్సరం(ఉగాది) పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో జరిగిన ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం తీగుళ్ల గోపాలకృష్ణశర్మచే నిర్వహించిన పంచాంగ శ్రవనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో విశ్వనాథశర్మ, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్‌గౌడ్, సిబ్బంది పాండు, నరేందర్‌గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.



అభిషేకంకోసం ఏర్పాటు చేసిన కలశ కుండలములు

ముస్లింలకు బట్టలు, వస్తువులు అందజేత

తొగుట, మార్చి 30: తొగుట మండలం ఎల్లారెడ్డిలో ఆదివారం మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి రంజాన్ పండుగను పురస్కరించుకొని 30 ముస్లిం కుటుంబాలకు బట్టలు ఇతర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌గౌడ్, వైకుంఠం గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, స్వామిగౌడ్, ముస్లింలు పాల్గొన్నారు.

ముస్లింలకు బట్టలు, ఇతర వస్తువులు అందజేస్తున్న వేల్పుల స్వామి

మద్దూరు: గాగిళ్లాపూర్‌లో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు

మద్దూరు: ధర్మారంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు

కోహెడ: చెంచల్‌చెర్వుపల్లిలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు



కొమురవెల్లి: గురువన్నపేటలో పంచాంగ పఠనం చేస్తున్న ఆనంద్‌శర్మ



చేర్యాల: చేర్యాలలో పంచాంగ పఠనం చేస్తున్న వేద పండితులు

కుకునూర్‌పల్లి మండలం మాత్‌పల్లిలో పంచాంగ శ్రవణం

ఊరూరా ఉగాది వేడుకలు

మిరుదొడ్డి, మార్చి 30: ఉమ్మడి మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల్లో ఉగాది పండుగ వేడుకలను ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పురోహితులు పంచాంగ పఠనం చేశారు.

మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో...

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 30: మద్దూరు, ధూళిమిట్ట మండలాలోని అన్ని గ్రామాలలో ప్రజలు ఉగాది పర్వదిన వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అర్చకులు పంచాంగ పఠనం చేశారు. ఇండ్ల వద్ద షడ్రుచులతో కూడిన పచ్చడిని సేవించి భక్షాలు ఆరగించారు.

కోహెడలో మండలంలో...

కోహెడ మార్చి 30: మండల కేంద్రమైన కోహెడలో హరిహర క్షేత్రంతో పాటు పలు గ్రామాలలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోహెడలో ప్రసాద్‌రావు శర్మ పంచాంగ పఠనం చేశారు. పంచాంగ పఠనాలు ఆలయాలలో, గ్రామకూడల్లో ఏర్పాటు చేశారు. పంచాంగ పఠనాన్ని గ్రామ ప్రముఖులు, ప్రజలు ఆసక్తిగా విన్నారు.

కొమురవెల్లి మండలంలో...

కొమురవెల్లి, మార్చి 30: మండల వ్యాప్తంగా ప్రజలు ఆదివారం ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉగాదిని పుస్కరించుకొని ఆయా గ్రామాల్లో ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి భక్షాలు ఆరగించారు. సాయంత్రం ఆలయాల్లో పంచాంగ పఠనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

మిరుదొడ్డిలో పంచాంగ పఠనం చేస్తున్న పురోహితులు

పచ్చడి తాగి.. పంచాంగం విని..

చేర్యాల, మార్చి 30: మండల కేంద్రమైన చేర్యాల పట్టణంలోని అతి పురాతన దేవాలయం వేణుగోపాలస్వామి ఆలయంలో గత 70 ఏండ్ల సంస్కృతి, సంప్రాదాయాలను పాటిస్తూ ఆలయ ప్రధానార్చకుడు శేషాచార్యులు, రాజుస్వామిల ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. గ్రామ పురోహితులు, వేదమూర్తులు శ్రీమాన్ దేశపతి, రామన్న, మర్మాముల రామన్నలచే 12 రాశుల గ్రహచర ఫలాలతో కూడిన పంచాంగ పఠనం చేశారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి, ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు, 500 మంది ధార్మికపరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది...

గజ్వేల్, మార్చి 30: శ్రీ విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వేద పండితులు తెలుగు నూతన పంచాంగాన్ని గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. నూతన పంచాంగం తెలుసుకునేందుకు ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేశారు. మండల పరిధిలోని దాచారంలో ప్రతియేడు జరిగే ఉత్సవాల్లో అధిక సంఖ్యలో ఆదివారం భక్తులు పాల్గొని వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. బండ్ల ఊరేగింపు నిర్వహించారు.

మల్లన్న ఆలయంలో ఉగాది వేడుకలు

చేర్యాల, మార్చి 30: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లిలోని మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పంచాంగ పఠనం చేశారు. కార్యక్రమాల్లో వేద పండితులు, ఆలయ అధికారులు, మల్లన్న ఆలయ ట్రస్ట్ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిద్దిపేట టౌన్: సిద్దిపేటలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న పద్మశాలీలు

మార్కండేయ ఆలయంలో ఉగాది వేడుకలు

సిద్దిపేట టౌన్, మార్చి 30: పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కండేయ ఆలయంలో తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, శివపార్వతులకు అభిషేకం వైభవంగా నిర్వహించారు. అనంతరం వేద పండితులు పంచాంగ పఠనం చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కాముని రాజేశం, ముదిగొండ శ్రీనివాస్, మల్లిఖార్జున్, శ్రీహరి, రవి తేజ, రాజేశం, పండితులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక మండలంలో...

దుబ్బాక, మార్చి 30: దుబ్బాక మండలంలో ఆదివారం తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రోధి నామ సంవత్సరానికి వీడ్కోలు పలికి విశ్వావసు నామ సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. తెల్లవారుజామున నుంచే దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. షడ్రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడితో పాటు భక్షాలు ఇంటిల్లిపాది ఆరగించారు. దుబ్బాక పట్టణంలో బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు, పంచాంగ పఠనం కార్యక్రమం నిర్వహించారు. ఆకారం గ్రామంలోని వెంకటేశ్వరాలయం వద్ద ఉగాది సందర్భంగా జాతర కొనసాగింది. ప్రత్యేక పూజలతో పాటు ఎండ్లబండ్లు ఊరేగింపు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఆలయాల వద్ద వేద పండితులు పంచాంగ పఠనం చేశారు. ప్రజలు తమ రాశిఫలాలు ఆసక్తిగా తెలుసుకున్నారు.

గజ్వేల్: ప్రజ్ఞాపూర్‌లో పంచాంగ శ్రవణం చేస్తున్న వేద పండితులు

చేర్యాల: మల్లన్న ఆలయంలో ఉగాది వేడుకలు

సిద్దిపేట టౌన్: వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

దుబ్బాక: పట్టణంలోని బాలాజీ దేవాలయంలో పంచాంగ శ్రావణం

బెజ్జంకి: పట్టణంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు

బెజ్జంకి: శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద ఎడ్లబండ్ల ఊరేగింపు

బీసీ రిజర్వేషన్ పెంచాలి

సిద్దిపేట టౌన్, మార్చి 30: బీసీ రిజర్వేషన్ 42 శాతం నుండి 56 శాతానికి రాష్ట్ర ప్రభుత్వం పెంచాలని బీఎస్పీ సెంట్రల్ కోఆర్డినేటర్ రామచంద్రం డిమాండ్ చేశారు. ఆదివారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలు బీసీ వ్యతిరేక పార్టీలన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా బీసీల రిజర్వేషన్ కోసం పోరాటం చేసిన వ్యక్తి బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరాం అని గుర్తుచేశారు. సమావేశంలో నేతలు వెంకట్, ఓంప్రకాష్, మల్లేశం, నరేష్, తిరుపతి, మౌర్య, శంకర్, ఉమేష్, పంగబాబు, రాజు, ప్రసాద్, సంపత్, బాబు, కిరణ్, నాగరాజు, మహేష్‌బాబు, కనకప్రసాద్, నర్సింహులు, యాదగిరి, చంద్రం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామచంద్రం

అంతర్జాతీయ స్థాయిలో అశ్విని ప్రతిభ

- జాతీయ కలాం సంస్థ గోల్డెన్ అవార్డును సొంతం చేసుకున్న విద్యార్థిని
- 125 మూలకాలను 58 సెకన్లలతో పూర్తి
- విద్యార్థిని అశ్వినిని అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు

అవార్డును అందుకుంటున్న అశ్విని, ఉపాధ్యాయుడు చిన్న బ్రహ్మయ్య

మర్కూక్, మార్చి 30: 125 మూలకాలను, సంకేతాలను 58 సెకన్లలలో పూర్తి చేసి అంతర్జాతీయ స్థాయిలో మండలానికి చెందిన విద్యార్థిని అశ్విని జాతీయ కలాం సంస్థ గోల్డెన్ అవార్డును అందుకున్నది. మండలంలోని దామరకుంట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అశ్విని భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు చిన్న బ్రహ్మయ్య ప్రోత్సాహంతో ఇటీవల చెన్నైలో జరిగిన కార్యక్రమంలో 125 మూలకాలు, సంకేతాలను 58 సెకన్లలో పూర్తి చేయడంతో ఆమెను ఈ అవార్డు వరించింది. విద్యార్థిని ప్రాక్టీస్‌లో మంచి ప్రతిభను చాటుతుండడంతో చిన్న బ్రహ్మయ్య చెన్నైలో నిర్వహిస్తున్న జాతీయ గోల్డెన్ అవార్డుకు అశ్విని చేసిన వీడియోను పంపించారు. వారు క్లుప్తంగా పరిశీలించి శుక్రవారం చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందచేశారని మండల విద్యాధికారి వెంకట్‌రాములు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అశ్వినిని శాలువాతో సత్కరించి అభినందించారు

క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి

తొగుట, మార్చి 30: చదువులతో పాటు ఆటలపై కూడా క్రీడాకారులు దృష్టి సారించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మండలంలోని మల్లన్నసాగర్ శివారులో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ క్రీడలలో గెలుపోటములు సహజమని, ఓటమిని భవిష్యత్తులో గెలుపు కోసం మలుచుకోవాలన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు. వెంకట్రావుపేటలో క్రికెట్ పోటీల నిర్వహణకు సహకారం అందిస్తున్న లింగంపేట కోటి, పాత్కుల, యాదగిరి, పోతరాజు స్వామి తదితరులను అభినందించారు. వెంకట్రావుపేట, కొల్గూర్, జప్తిలింగారెడ్డిపల్లి జట్ల మధ్య ట్రై సీరీస్ మ్యాచ్ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బండారు స్వామిగౌడ్, నేరెళ్ల వెంకటేష్, యాదవ్, పాత్కుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జీడిపల్లి రాంరెడ్డి

రామాలయం ఆలయ కమిటీ చైర్మన్‌గా కమలాకర్ రెడ్డి

మిరుదొడ్డి, మార్చి 30: మండల కేంద్రమైన మిరుదొడ్డి పట్టణంలోని సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్‌లుగా కమ్మరి స్వామి, తోకల శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త ధర్మారం మల్లయ్య, ప్రధాన కార్యదర్శులుగా దార మల్లయ్య, కుంట రాజు, కోశాధికారిగా నేరండ్ల రాజు, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, తిరుపతి, మల్లేశం, యాదయ్య, అంజిరెడ్డి, దుర్గారెడ్డి ఎన్నుకున్నారు.

సాన్వికకు మూడో ర్యాంక్

సాన్విక

చిన్నశంకరంపేట, మార్చి 30: మండల పరిధిలోని అగ్రహారం ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న గాయంతి సాన్విక ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు సాధించింది. సాన్విక ఫిబ్రవరిలో జరిగిన ఐదవ తరగతి గురుకుల ప్రవేశానికి పరీక్ష రాసింది. ఆదివారం విడుదలైన పరీక్షా ఫలితాల్లో సాన్విక జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు సాధించింది. సాన్వికను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

పేకాట స్థావరంపై దాడి

గజ్వేల్, మార్చి 30: మండల పరిధిలోని అక్కారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో ఆదివారం పోలీసులు దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరివద్ద నుండి రూ.5,990ల నగదుతో పాటు నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతూ దొరికినవారిలో నలుగురు మర్కూక్ మండలం గణేష్‌పల్లి గ్రామానికి చెందినవారుగా పోలీసులు తెలిపారు.

గుంతలమయంగా రహదారి

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న వాహనదారులు

రామంచ వెళ్లే దారిలో బ్రిడ్జిపై ప్రమాదకరంగా మారిన గుంతలు

సిద్దిపేట పెద్దమ్మ ఆలయం చౌరస్తాలో ప్రమాదకరంగా మారిన గుంతలు

సిద్దిపేట కమాన్, మార్చి 30: సిద్దిపేట పట్టణం నుంచి వేములవాడ-సిరిసిల్ల ప్రధాన రహదారిలో వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారిలో అక్కడక్కడ నడిరోడ్డుపై భారీగా గుంతలు ఏర్పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ఏమరుపాటుగా వెళితే ప్రమాదానికి గురికాక తప్పదు. ఈ రోడ్డు వెంట నిత్యం వేలాదిగా వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. సిద్దిపేటతో పాటు ఇమామ్‌బాద్, రామంచ, జక్కాపూర్, గుర్రాలగుంది, మల్యాల, చంద్లాపూర్ తదితర ప్రాంతాల నుంచి సిద్దిపేటకు వివిధ పనుల నిమిత్తం నిత్యం ప్రజలు వస్తూ ఉంటారు. గుంతలతో ఈ రోడ్డున వెళుతూ ఇబ్బందులు పడుతున్నారు. సిద్దిపేటలోని వేములవాడ కమాన్ నుంచి మొదలుకొని శ్మశాన వాటిక, పెట్రోలు పంపు, రేణుకా ఎల్లమ్మ ఆలయం, పెద్దమ్మ ఆలయం చౌరస్తా, ఇమాంబాద్ తదితర ప్రాంతాల్లో గుంతలు ఏర్పడ్డాయి. చీకటి సమయాల్లో ఎదురుగా వస్తున్న వాహనాల లైట్ల వెలుతురుకు గుంతలు కనపడక ప్రమాదాలు బారిన పడుతున్నామని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. ఇమాంబాద్ వద్ద గ్రామ ప్రారంభంలోనే రోడ్డును తవ్వి ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇదే దారిలో బ్రిడ్జి వద్ద రోడ్డుపై గుంతలు పడి ప్రమాదకరంగా తయారైంది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఏర్పడిన గుంతలకు మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.